# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 28-12-2024** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ఈరోజు ఢిల్లీలోని నిగమ్ బోద్ ఘాట్‌లో నిర్వహించారు.**
2. **తెలుగు భాషాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ కోరారు.**
3. **యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.**
4. **నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి సందర్భంగా సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యమిస్తామని టిటిడి కార్యనిర్వహణాధికారి జె.శ్యామలారావు తెలిపారు.**
5. **ప్రధానమంత్రి నరేంద్రమోదీ “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 117వ సంచిక రేపు ప్రసారమవుతుంది.**

==========================

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ఈరోజు ఢిల్లీలో నిర్వహించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి ఈ ఉదయం అంతిమ యాత్ర జరిగింది. అనంతరం నిగమ్ బోద్ ఘాట్‌లో సిక్కు సాంప్రదాయాలతో అంత్యక్రియలను నిర్వహించారు. అంతకుముందు ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సహా పలువురు నివాళులర్పించారు.

--------------------------

తెలుగు భాషాభివృద్ధి కోసం ప్రతిపి ఒక్కరూ కృషి చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ కోరారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, పలువురు రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.వి.రమణ మాట్లాడుతూ.. మాతృ భాషను కాపాడుకోవడమే ఈ సభల లక్ష్యమని అన్నారు. తల్లి దండ్రులు, ఆంగ్లంతో పాటు తెలుగుకు ప్రాధాన్యమివ్వాలన్నారు. అనంతరం బుద్ద ప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు భాషా వికాసం కోసం రచయితలు పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చాల్సిన బాధ్యత రచయితలదేని తెలిపారు.

--------------------------

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాధ్ తెలిపారు. విజయవాడలో ఈరోజు మెగా వికసిత్ భారత్ ఉద్యోగ మేళాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం శివనాధ్ మాట్లాడుతూ.. ప్రతీ నియోజకవర్గంలోనూ ఉద్యోగ మేళా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరుతూ..

..వాయిస్... 30 సెకన్లు

-------------------------

రాష్ట్రంలో ఎన్‌టిఆర్ భరోసా కింద అందించే సామాజిక భద్రతా పింఛన్లను ఈనెల 31న పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 1 నూతన సంవత్సరం కావడంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక రోజు ముందుగానే పింఛన్ ఇవ్వనున్నామని పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఈనెల 31న రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామ, వార్డు సచివాలయాలకు ఆదేశాలు జారీ చేశారు.

-------------------------

తిరుమలలో నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి సందర్భంగా సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం -టిటిడి కార్యనిర్వహణాధికారి జె.శ్యామలారావు తెలిపారు. తిరుమలలో ఈరోజు డయల్ యువర్ టిటిడి ఈఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తుల నుంచి స్వయంగా సలహాలు, సూచనలను స్వీకరించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, వైకుంఠ ద్వార దర్శనాల నిమిత్తం ఆన్‌లైన్‌లో 1 లక్ష 40 వేల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు కేటాయించామన్నారు.

వాయిస్ ..36 సెకన్లు

-------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 117వ సంచిక రేపు ప్రసారమవుతుంది.. మన్ కీ బాత్ తెలుగు అనువాదం ప్రధాని ప్రసంగం అయిన వెంటనే ఒకసారి, రాత్రి 8 గంటలకు మరోసారి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమౌతుంది.

-------------------------

రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం "మీ భూమి మీ హక్కు" పేరిట రెవెన్యూ సదస్సులు చేపట్టిందని రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలోని పెద్ద పాలపర్రులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసోడియా పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ .. 30 సెకన్లు

-------------------------

మైనారిటీ యువతకు పరిశ్రమల్లో ఉపాధి కోసం రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపకాభివృద్ధి సంస్థ –సీడాప్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. అందుకోసం మైనారిటీ యువత జిల్లా కేంద్రాల్లోని మైనారిటీ కార్పొరేషన్, సంక్షేమ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించాలని సూచించారు. నైపుణ్యం కలిగిన యువతను పరిశ్రమలకు అనుసంధానిస్తామని, శిక్షణ సమయంలో వసతితో పాటు స్టడీ మెటీరియల్, ఏకరూప దుస్తులు అందిస్తామని తెలిపారు.

---------------------------

యువతలో నైపుణ్యాలను వెలికితీయటానికి యువ ఉత్సవం ఎంతగానో దోహదపడుతుందని నెహ్రూ యువ కేంద్ర ఏలూరు జిల్లా అధికారి డి. కిషోర్ తెలిపారు. రాష్ట్ర యువజన సేవలు శాఖ, నెహ్రూ యువ కేంద్ర సంయుక్తంగా ఏలూరులోని స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యువ ఉత్సవంలో నిన్న ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని అన్నారు.

వాయిస్.. 26 సెకన్లు

---------------------------

బకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం తొలిసారి బహిరంగంగా 1896 డిసెంబర్ 28న ఆలపించారు. అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణనినాదమైన వందేమాతరం గీతాన్ని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది. కలకత్తా కాంగ్రెస్ సభల్లో వందేమాతరం గీతాన్ని తొలిసారి గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారు. బకించంద్ర ఛటర్జీ రచించిన ఆనందమఠ్ నవలలో భాగమైన వందేమాతరం దేశవ్యాప్తంగా జాతీయ వాదానికి ప్రతీకగా నిలిచింది. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆ గేయానికి బాణీని సమకూర్చారు.

---------------------------

జనవరి 1వ తేదీన శ్రీశైలంలో శ్రీమల్లికార్జున స్వామివారి స్పర్శదర్శనం, ఆర్జిత సేవలను నిలిపివేయనున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ ..31 సెకన్లు

---------------------------

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈనెల 30వ తేదీన ప్రయోగించనున్న పీఎస్ఎల్వీ సీ– 60 రాకెట్‌కు రేపు రాత్రి 8గంటల 58 నిముషాలకు కౌంట్ డౌన్ ప్రక్రియను ప్రారంభించనున్నామని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా స్పాడెక్స్ ఉపగ్రహాలను భూ కక్ష్యలో ప్రవేశపెట్టనున్నామని చెప్పారు. ఈ రెండు ఉపగ్రహాలు ఒకదానితో ఒకటి అనుసంధానమై పనిచేస్తూ సేవలు అందిస్తాయని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు తెలిపారు.

=====================